క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

బీబీనగర్: మండలంలోని వెంకిర్యాల, రాఘవాపురం, మక్తాఅనంతారం, పడమటిసోమారం గ్రామాల్లో సోమవారం ఉదయం వి ద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు విద్యుత్ శా ఖ ఏఈ మనోహర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 33కేవీలో మరమ్మతులు ఉన్నందున సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

నేడు ఆలయ వార్షిక వేడుకలు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శ్రీ పాటిమీది భక్తాంజనేయస్వామి దేవాలయంలోని శ్రీకాశీ విశ్వేశ్వరస్వామి దేవాలయ పంచమ వార్షికోత్సవ వేడుకలను సోమవారం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు సందగళ్ల నాగరాజుగౌడ్, ప్రధానకార్యదర్శి ఊడుగు రమేష్‌గౌడ్‌లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

సీపీఎం ఆధ్వర్యంలో శ్రమదానం

భువనగిరిటౌన్ : పట్టణంలోని 1వ వార్డు అర్బన్ కాలనీలో ఆదివారం సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ పారిశుద్ధ్యాన్ని మెరుగు పర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, అంజయ్య, చింతల శివ, ఎండీ నేహాల్, అఖిమ్, జావీద్, నుమాన్, జీవన్, పవన్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రిని కలిసిన బీజేపీ నాయకులు

భువనగిరి : పట్టణానికి చెందిన పలువురు బీజేపీ నాయకులు ఆదివారం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు మెమొంటో అందజేశారు. అదేవిధంగా ఎంపీ ఈటల రాజేందర్‌ను కలిశారు. ఈ కార్యక్రమంలో చందుపట్ల వెంకటేశ్వరరావు, వేముల అశోక్, నరోత్తమరెడ్డి ఉన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

భువనగిరి : జిల్లా కేంద్ర ఆస్పత్రిలో 14 నెలలుగా ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేసిన తమకు వేతనాలు ఇప్పించాలని కోరుతూ పలువురు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఆదివారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా తమను తిరిగి ఉద్యోగంలోకి తీసుకునే విధంగా చర్య తీసుకోవాలన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత

వలిగొండ : మండలంలోని నాగారం గ్రామానికి చెందిన ఆలకుంట్ల గణేష్ కూతురు చిన్నారి వినీషా,ఆరూర్ కు చెందిన ఎండీ షబ్బీర్‌లకు మంజూరైన ఎల్‌ఓసీ చెక్కులను ఆదివారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాకిటి అనంత రెడ్డి, నాగేశ్వర్, సామ రాం రెడ్డి, తీగల కిష్టయ్య, గొల్ల యాదయ్య, సుక్క ముత్యాలు, జిట్టా సత్తయ్య, కోడితాల కరుణాకర్ , లింగయ్య, నర్సింహ రెడ్డి, బార్ల నర్సింహ, బార్ల జగదీశ్వర్ పాల్గొన్నారు.

పోచంపల్లిలో కురిసిన వర్షం

భూదాన్‌పోచంపల్లి : పోచంపల్లిలో ఆదివారం సాయంత్రం ఓ మోస్తరు వర్షం కురిసింది. దీంతో 13వ వార్డులో హనుమాన్ దేవాలయం సమీపంలో వర్షం నీరు రోడ్డుపై నిలిచి మడుగును తలపించింది. వర్షపునీరు నిల్వడంతో చిరువ్యాపారులు, ప్రజలు ఇబ్బందులు పడ్డారు. అయితే ఏమాత్రం చిన్నపాటి వర్షం కురిసిన దేవాలయం పక్కన ఉన్న సీసీ రోడ్డుపై వర్షం నీరు నిలిచి ఇబ్బంది పడుతున్నామని కాలనీవాసులు వాపోతున్నారు.

బీఎన్ తిమ్మాపురం పాల సంఘం చైర్మన్‌గా రాజు

భువనగిరి రూరల్ : మండలంలోని బీఎన్ తిమ్మాపురం పాల సంఘం ఎన్నికలను ఆదివారం నిర్వహించారు. పాల సంఘం చైర్మన్‌గా పిన్నం రాజు, డైరెక్టర్లుగా గజ్జి గోపాల్, బిచ్చాల ముత్యాలు, గజ్జి నర్సింహ, పిన్నం సాగర్, పిన్నం జహంగీర్, దంతూరి వెంకటేశ్, గూడూరు బాల్‌రెడ్డిలు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారి దంతూరి నర్సింహ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జిన్న నర్సింహ, జిన్న రమేష్, కుశంగల దుర్గయ్య, ఫణీందర్, కిష్టయ్య, యాకయ్య పాల్గొన్నారు.

రేణికుంట పాల సంఘం చైర్మన్‌గా దశరథ

రాజాపేట : మండలంలోని రేణికుంట రెండవ పాల సంఘం చైర్మన్‌గా పాసుకొండ దశరథ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం పాల సంఘం ఎన్నికలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు బొద్దుల నాగేష్, బూర్గు నర్సిరెడ్డి, నీరటి బాలనర్సయ్య, భాస్కర్, కొక్కొండ సిద్దులు, రంగ రాములు కృష్ణ పాల్గొన్నారు.

పల్లెర్ల గ్రామ పాల సంఘం ఎన్నిక..

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) మండలం పల్లెర్ల గ్రామ పాల సంఘం ఎన్నికలను ఆదివారం నిర్వహించారు. అధ్యక్షురాలిగా వస్తుపుల మరియమ్మ, డైరెక్టర్లుగా సోలిపురం సువర్ణ, నాయిని రమ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సోలిపురం అచ్చమ్మ, సోలిపురం అంజమ్మ, వంటిపెంటి లక్ష్మమ్మ, జయమ్మ, నాయిని పుష్ప, అంబోజు అండాలు, మహేశ్వరి, పాలగాని పురుషోత్తం పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

అడ్డగూడూరు : విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని వేల్దేవి గ్రామంలో ఆదివారం జరిగింది. వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పిల్లి వెంకన్నకు చెందిన పాడిగేదెను గ్రామంలోని ముత్యాలమ్మ గుడి సమీపంలో మేపుతుండగా సమీపంలోఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఎర్త్ వైర్ తగిలి అక్కడిఅక్కడే మృతి చెందింది.

కాల్వ నిర్వహణ అస్తవ్యస్తం

- చొల్లేరు, మర్రిగూడెం, మహబూబ్‌పేట గ్రామాల చెరువులకు నీరు వెళ్లే కాల్వకు మరమ్మతులు కరువు
- వర్షాకాలంలో కాలువకు గండ్లుపడి వృథాగా పోతున్న నీరు
- వంగపల్లి చెక్‌డ్యామ్ నుంచి గైడ్‌వాల్‌తో కాలువ ఏర్పాటు చేయాలని డిమాండ్



వంగపల్లి గ్రామపరిధిలో గైడ్‌వాల్ లేకుండా అస్తవ్యస్తంగా ఉన్న కాల్వ



గైడ్‌వాల్ లేకపోవడంతో కాల్వ తెగి వృథాగా పోతున్న నీరు (ఫైల్)

యాదగిరిగుట్ట రూరల్ : గ్రామాల్లోని చెరువులను ప్రభుత్వాలు గాలికి వదిలేశాయి. చెరువుల పునరుద్ధరణ చేసి వాటిలో నీటిని నింపుతున్నామని ప్రభుత్వాలు గొప్పగా చెబుతున్నా అవి ఆచరణలో సాధ్యం కాని పరిస్థితులు కనబడుతున్నాయి. చెరువుల పునరుద్ధరణ సరే, మరి ఆ చెరువులోనికి నీరు వెళ్లే ప్రధాన కాల్వను కూడా పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యాదగిరిగుట్ట మండలంలోని మర్రిగూడెం, చొల్లేరు, మహబూబ్‌పేట గ్రామాలకు సంబంధించి మూడు చెరువులు నిండడానికి పురాతన కాల్వ ఉంది. వర్షాకాలంలో ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే వరదనీరు, వాగుల నుంచి మండలంలోని వంగపల్లి చెక్‌డ్యామ్ గుండా కిందకు ప్రవహిస్తూ ఆ పురాతన కాల్వ నుంచి వెళ్తాయి. కాని ఆ కాల్వకు మరమ్మతులు చేపట్టకపోవడంతో ఎక్కడికక్కడ తెగి అధ్వానంగా మారింది. దీంతో ఆయా గ్రామాల చెరువులకు నీరు సక్రమంగా చేరక మధ్యలోనే వృథా అవుతున్న పరిస్థితి నెలకొంటుంది. దీంతో సదరు గ్రామాల చెరువులు నిండక బోర్లు, బావుల్లో భూగర్భజలాలు లేక వ్యవసాయాన్ని వదిలేయాల్సిన దుస్థితి నెలకొంటుంది. అయితే ఈ చెక్‌డ్యామ్ వద్ద ఒక గైడ్‌వాల్‌తో కూడిన కాల్వ నిర్మాణం చేపడితే ఆయా మూడు గ్రామాల చెరువులకు జలకళ సంతరించుకోనుంది. కానీ ప్రభుత్వాలు మారుతున్నా, ఏళ్లు గడుస్తున్నా తమకు మాత్రం కాల్వ మరమ్మతులకు మోక్షం కలగడం లేదని, తమ చెరువులు నిండడం లేదని, ఆయా గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి గైడ్‌వాల్‌తో కూడిన కాలువ నిర్మాణం చేపట్టి నీరు వృథా కాకుండా చెరువులను నింపాలని కోరుతున్నారు.

మూడు చెరువులు వ్యవసాయానికి ఆధారం

మండలంలోని చొల్లేరు, మర్రిగూడెం, మహబూబ్‌పేట గ్రామాల్లో మూడు చెరువులు మల్లన్న కుంట, దేవతల చెరువు, పటేల్ చెరువులు ఒకదానికొకటి అనుసంధానంగా ఉన్నాయి. ఈ చెరువుల్లోకి నీరు కేవలం వర్షాభావ పరిస్థితుల్లో మాత్రమే నిండుతాయి. అయితే ఈ మూడు చెరువులు నిండాలంటే వర్షాకాలంలో ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే నీరు వంగపల్లి గ్రామం పరిధి వద్ద ఉన్న చెక్‌డ్యామ్ వాగు నుంచి రావాల్సి ఉంటుంది. ఈ చెక్‌డ్యామ్ నుంచి గైడ్ వాల్‌తో కూడిన కాల్వ సరిగ్గా లేకపోవడంతో మూడు గ్రామాల చెరువులు నిండడం లేదని పలువురు రైతులు వాపోతున్నారు.

కాల్వకు గైడ్‌వాల్ నిర్మించాలి



చొల్లేరు, మర్రిగూడెం, మహబూబ్‌పేట చెరువులు నిండ డానికి ప్రధాన కాల్వ నిర్మాణం అసంపూర్తిగా ఉండడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ కాల్వకు గైడ్‌వాల్ నిర్మించాలని చాలా సార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. అయినా పట్టించుకోలేదు. వంగపల్లి నుంచి గైడ్‌వాల్‌తో కాల్వను ఏర్పాటు చేస్తే మేలు జరుగుతుంది.

– తోటకూరి బీరయ్య, మాజీ సర్పంచ్, చొల్లేరు

చెరువు నిండితేనే సాగు



కాల్వ సరిగ్గా లేకపోవడంతో మా ఊరి చెరువులోనికి నీరు రావడం లేదు. దీంతో మా వ్యవసాయ బావులు, బోర్లలో నీరులేక వ్యవసాయం మానుకోవాల్సి వస్తుంది. చెరువులోనికి నీరు చేరితేనే పంటలు పండుతాయి. ఎక్కువ మొత్తంలో వరిసాగుపైనే ఆధారపడి ఉంటాం. అధికారులు స్పందించి కాల్వకు మరమ్మతులు చేపట్టాలి.

– మచ్చ కిష్టయ్య, రైతు, మహబూబ్‌పేట

కనులపండువగా కల్యాణ మహోత్సవం



కల్యాణాన్ని జరిపిస్తున్న అర్చకులు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంటేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం స్వామి, అమ్మవార్ల కల్యాణాన్ని కనులపండువగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే మందుల సామేల్ హాజరయ్యారు. ఆలయ అర్చకులు కారంపూడి నర్సింహాచార్యులు, అరుణ్‌కుమార్‌చార్యులు, పారునంది హరిబాబు శర్మ, కమిటీ నిర్వాహకులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. పూల మాలలు, శాలువాలతో సత్కరించి స్వామి వారి చిత్ర పటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మెయిన్ రోడ్డు నుంచి ఆలయం వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు చేస్తానని ప్రకటించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవితాలక్ష్మీనర్సింహ రెడ్డి, జెడ్పీటీసీ గోరుపల్లి శారద సంతోష్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, మాజీ ఎంపీటీసీ ముద్దం జయశ్రీ, కోఆప్షన్ మెంబర్లు గనగాని నర్సింహ, పోలినేని ఆనందమ్మ, పీఏసీఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, ఆలయ నిర్మాణ దాత ఎగమాటి అరుణరాంరెడ్డి, స్థల దాత సూరం రమాదేవిసోమిరెడ్డి, ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు సోలిపురం చంద్రారెడ్డి, అధ్యక్షులు ముప్పా వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షులు కొప్పుల కరుణాకర్‌రెడ్డి, గండ మల్లేషం, సోమ వెంకటేశ్వర్లు, మెట్టు మంగేష్, అమనగంటి వెంకటరెడ్డి, మొగుళ్లపల్లి సోమయ్య, శైలజ, మర్రి జయశ్రీ, ముప్ప తిరుమల్‌రెడ్డి, గుండా బాలాజి , వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో లక్ష్మీగణపతి హోమం



హోమం నిర్వహిస్తున్న భక్తులు

రాజాపేట : మండల కేంద్రంలోని శ్రీరామకృష్ణ సాయి మందిరంలో లక్ష్మీ గణపతి హవన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాసకులు తిగుళ్ల శ్రీనివాస శర్మ, ఆలయ పూజారి చలివేదుల రామకృష్ణ శర్మలు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల రమేష్, బల్ల భద్రీనాయణ, బుడుమ సత్యనారాయణ, మాశెట్టి శ్రీనివాస్, బెజుగం ఆత్మలింగం, సోమరాజు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

నీట్‌ను రద్దు చేయాలి

భువనగిరిటౌన్ : నీట్‌ను రద్దుచేసి మళ్లీ పరీక్ష నిర్వహించాలని పలువురు సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశా రు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ జిల్లా వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పలువురు మాట్లాడుతూ నీట్‌లో జరిగిని అవకతవకలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ పాషా, గొరిగే సోములు ,జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ, జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్, బోడ భాగ్య, సత్యనారాయణ, గణపతి రెడ్డి, పొట్ట యాదమ్మ, బొడ్డుపల్లి వెంకటేశం, పోతరాజు జహంగీర్ ,మంచాల మధు, బందెల బిక్షం, కూరేళ్ల నరసింహ,నాయకులు తూటి వెంకటేశం,బండ శ్రీశైలం, శ్రీను పలువురు యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



రామన్నపేట : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

రామన్నపేట : మండలంలోని వెల్లంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1998–99 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం జనంపల్లిలోని అమృతవనం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. డాక్టరేట్ పొందిన మిత్రుడు నకిరేకంటి అశోక్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తవుటం భిక్షపతి, కందికట్ల జానయ్య, వావిలాల ప్రభాకరశర్మ, యాదగిరిరెడ్డి, అచ్యుతరెడ్డి, పగిడిపాటి నర్సింహ, నిర్వహకమిటీ కన్వీనర్ కంబాలపల్లి యాదగిరి, కోకన్వీనర్‌లు ఎస్.అశోక్, కందాల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని శ్రీ విద్యానికేతన్ పాఠశాల 2003–2004 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం స్థానిక నియో స్పోర్ట్స్ క్లబ్‌లో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కాంబోజు మహేందర్, పంచాక్షరి, నవీన్, కొడపర్తి కిరణ్, యశ్వంత్‌తో పాటు పూర్వ విద్యార్థులు మొరిగాల శ్రీనివాస్, విజయ్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, గోవర్ధన్, ప్రశాంత్, ప్రియాంక, లావణ్య, శ్వేత, ప్రేమలత, శ్రీలత పాల్గొన్నారు.



మోత్కూర్ : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న శ్రీ విద్యానికేతన్ పూర్వ విద్యార్థులు

సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



సీఎం రేవంత్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

గుండాల : రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీకి సంబంధించి క్యాబినెట్ ఆమోదించడం తెలపడంపై హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్, రాష్ట్ర హజ్ కమిటీ మెంబర్ ఎండీ .షర్ఫోద్దిన్, ఎ.రామ్‌రెడ్డి, బి.వెంకటేష్, ఎ.యాదగిరి, ఇమ్మడి దశరథ గుప్తా, దార సైదులు, సిరాజోద్దిన్, అయిలయ్య, సత్తయ్య, భిక్షం, ప్రకాష్, ప్రశాంత్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం


ఆత్మకూరు(ఎం): ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో బెస్ట్ కేర్ క్లినిక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ నోముల వెంకట్‌రెడ్డి, నాయకులు తండ శ్రీశైలం, పోతగాని మల్లేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

రాజాపేట : మండలంలోని పాముకుంట గ్రామానికి చెందిన రంగ లక్ష్మణ్ గౌడ్, షాంద్‌పాషాలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి, బూడిద భిక్షమయ్య గౌడ్‌లు ఆదివారం బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతు కుటుంబాలకు చెరో రూ.5వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గొల్లపల్లి రాంరెడ్డి, మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, చింతలపురి భాస్కర్‌రెడ్డి, తిరుమలేష్, భాస్కర్ గౌడ్, సతీష్‌రెడ్డి, నరేష్‌రెడ్డి, సిద్దులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల పరిధిలోని కంచనపల్లి గ్రామానికి చెందిన చేడే నరేష్ భార్య చేడే పూజిత (27) ఇటీవల మృతి చెందింది. ఆదివారం కంచనపల్లి గ్రామానికి చెందిన వాట్సాప్ గ్రూప్ ఆధ్వర్యంలో మృతురాలి భర్త నరేష్‌కు రూ.13 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ సభ్యులు ఎం ఎస్ జహంగీర్ ఎస్.రాములు తోటి సురేష్, శ్యామ్ కుమార్, నర్సింహ పాల్గొన్నారు.

చిట్టిమల్ల సంధ్యకు సన్మానం



సంధ్యను శాలువాతో సన్మానిస్తున్న అమ్మనబోలు గ్రామస్తులు

మోటకొండూర్: పీఈ సెట్ ప్రవేశ పరీక్షల్లో రాష్ట్ర మొదటి ర్యాంక్ సాధించిన మోటకొండూర్ మండలంలోని అమ్మనబోలు గ్రామానికి చెందిన చిట్టిమల్ల సంధ్యను గ్రామస్తులు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆదిజాంబవ సంఘం అధ్యక్షులు క్యాసగల్ల అంజనేయులు, యువకవి భైరపాక స్వామి, పోలేపాక స్వామి, గంగారం నరేష్, క్యాసగల్ల రమేష్, ఎర్రవెల్లి శ్రీకాంత్, కరుణాకర్, ఆంజనేయులు, స్వామి, రమేష్, యాదయ్య, నరేష్, బాలరాజు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

వలిగొండ : మండలంలోని ఎం.తుర్కపెల్లికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని హైదరాబాద్ లోని ఆయన స్వగృహంలో కలిశారు. గ్రామాభివృద్ధికి సహకరించాలని, రైతులకు సాగునీటి కొరత తీర్చడానికి బునాదిగాని కాల్వను ఎం తుర్కపెల్లి, మొగిలిపాక వరకు పొడిగించాలని కోరారు. కార్యక్రమంలో నోముల నరేందర్, మాసంపెల్లి షట్టయ్య,బట్టు ఎల్లయ్య, సతీష్, నరముల మల్లేశం, బట్టు స్వామీ పాల్గొన్నారు.

శ్యామాప్రసాద్ ముఖర్జీ సేవలు చిరస్మరణీయం



భువనగిరి : శ్యామాప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న మాయ దశరథ



భూదాన్‌పోచంపల్లి : శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



చౌటుప్పల్ : శ్యామాప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



మోత్కూరు : శ్యామాప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

రామన్నపేట : దేశం కోసం శ్యామాప్రసాద్ ముఖర్జీ చేసిన సేవలు చిరస్మరణీయమని బీజేపీ జిల్లా కార్యదర్శి పట్నం శ్రీను అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలఅధ్యక్షుడు పల్లపు దుర్గయ్య, ప్రధానకార్యదర్శి మిర్యాల రాజ్‌కుమార్, రావుల నరేష్, ఏనూతుల సురేష్, దూలం విజయ్‌కుమార్, ఉదయ్‌కిరణ్, కొమిరె ప్రవీణ్ పాల్గొన్నారు.

శ్యాంప్రసాద్ ముఖర్జీకి నివాళి

భువనగిరి : పట్టణ కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు రత్నపురం బలరాం, జిల్లా ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్, లక్ష్మీనారాయణ, ఉమాశంకర్,రాళ్లబండి కృష్ణచారి,శ్రీశైలం,ర రామకృష్ణ, రాజు,మల్లిక, మంగునర్సింగ్‌రావు,రావుల సంతోష్ పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : మండలంలోని రాంచంద్రాపురం గ్రామంలో బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో జన సంఘ్ వ్యవస్థాపకుడు శ్యామాప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు చీరిక సురేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగు వినోద్ కుమార్, భువనగిరి సిద్దు గౌడ్, కోల శివ, మరిపల్లి ఉదయ్, అనీల్, ఉదేష్, ఉదయ్, ప్రదీప్, ఉదయ్ కిరణ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్ (ఆలేరు రూరల్): ఆలేరు మండలంలోని కొలనుపాక, టంగుటూరు గ్రామాల్లో ఆదివారం డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ వర్ధంతినిఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు పూజారి కుమారస్వామి, అంకిరెడ్డి శ్రీను, సరేందర్ రెడ్డి, కిషన్, శంకర్‌పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో ఆదివారం శ్యామాప్రసాద్ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, ప్రధాన కార్యదర్శి ఎన్నం శివకుమార్, బీజేపీ మున్సిపల్, మండల అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, చినుకని మల్లేష్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, సురేందర్‌రెడ్డి, ఆలె చిరంజీవి, ముత్యాల భూపాల్‌రెడ్డి, దాసోజు భిక్షమాచారి, ఊడుగు వెంకటేశం, అశోక్, ధనుంజయ్య, అయిలయ్య, పాండు, కుమార్, జనార్దన్, ఎర్ర గణేష్, మొగులయ్య, అశోక్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జలాల్‌పురం గ్రామంలో ఆదివారం బీజేపీ ఆధ్వర్యంలో భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధానకార్యదర్శి బైరు వెంకటేశ్‌గౌడ్, కిసాన్‌మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మేకల చొక్కారెడ్డి, పాలకూర్ల నవీన్, సుదర్శన్, చంద్రకాంత్, కొయ్యడ సాగర్, జంగయ్య పాల్గొన్నారు.

మోటకొండూర్: మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని ఆదివారం ఆ పార్టీ మండల అధ్యక్షుడు తండ కృష్ణగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీసరి తిరుమలరెడ్డి, చిర్ర రవీందర్, ఎల్లేష్, పాండురంగారెడ్డి, మల్గ అశోక్, నర్సింహులు, సతీష్, రేగు మల్లేష్, దేవరకొండ శివశంకర్, రేగు ఉపేందర్, మల్గ నవీన్ ఉన్నారు.

వలిగొండ : మండలకేంద్రంలో బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో శ్యామాప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోళ్ల సుదర్శన్, రాచకొండ కృష్ణ, దంతూరి సత్తయ్య, భచ్చు శ్రీనివాస్, మందుల నాగరాజు ,పిట్టల రాజు , బుంగమట్ల మహేష్, మందాడి రంజిత్ రెడ్డి, అమనగంటి శివ,కీర్తి వెంకటేశం, శ్రీధర్ పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో బీజేపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం భారతీయ జన్ సంఘ్ వ్యవస్థాపకుడు శ్యామాప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు సోమయ్య, మాజీ జిల్లా అధికార ప్రతినిధి గౌరు శ్రీనివాస్, సజ్జనం మనోహర్, చేకూరి మల్లేష్, గుంటి సతీష్, యాకేష్, మచ్చగిరి, శ్రీధర్ గౌడ్, వెంకన్న, అన్నెపు సత్యనారాయణ, చిన్న కృష్ణ, బిరుదు శ్రీను, బీసు మధు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండల కేంద్రంలో బీజేపీ కార్యాలయంలో ఆదివారం భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్యామాప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి భీమరి రాజు, బండి ఎల్‌లాగౌడ్, పల్లపు రాజు, చెవ్వ గణేష్, బాలరాజు, దాసరి మహేష్ యాదవ్, బండి మధు గౌడ్, పండుగ శివ, గుంగోజి మోహన్, భూపాల్ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సుర్వి రాజు, నందగిరి జగత్‌కుమార్, బండమీది కిరణ్‌కుమార్, సంపతి సుధాకర్ రెడ్డి, లక్ష్మి, ప్రదీప్, నర్సింహ, వెంకటేష్, గిరిబాబు, భిక్షపతి, సునిల్, లింగస్వామి, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : మండల కేంద్రంలోని గాంధీ సెంటర్‌లో ఆదివారం భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో శ్యామాప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దాచపల్లి రాజు, ప్రధాన కార్యదర్శి గవ్వల సిద్దేశ్వర్, దాచపల్లి శ్రీను, గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనునాయక్, నాయకులు మార్క శివ, శంకర్, వేణు, పాండు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు 42శాతం రిజర్వేషన్ కేటాయించాలి

వలిగొండ : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి దాని ప్రాతిపతికన వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు సీట్లు కేటాయించాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లగోర్ల మోదీరాందేవ్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో బీసీ సంఘం నాయకులతో కలిసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ ప్రకారం సమగ్ర కుల గణన చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆయనతో పాటు శంకర్ , మనీల్,గొలుసుల మధు, వెంకట్ ,సురేష్, అంజయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆవును రాళ్లతో కొట్టి చంపిన దుండగులు

భువనగిరి క్రైం: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో గుర్తుతెలియని దుండగులు ఆవును రాళ్లతో కొట్టి హతమార్చారు. ఈ ఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. వివరాలు.. ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో ఆవును రాళ్లతో కొట్టి చంపిన ఆనవాళ్లు కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. సీసీ కెమెరాల ద్వారా నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని విశ్వహిందూ పరిషత్ తెలంగాణ ప్రాంత సహ కార్యదర్శి తోట భానుప్రసాద్ డిమాండ్ చేశారు.

మహిళా కూలీలతో ముచ్చటించిన ఎమ్మెల్యే



మహిళా కూలీలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

మోత్కూరు : మండలంలోని అనాజీపురం గ్రామ సమీపంలో మహిళా కూలీలతో ఎమ్మెల్యే మందుల సామేల్ ముచ్చటించారు. మున్సిపల్ కేంద్రంలో జరుగుతున్న ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు వెళ్తున్న ఆయనకు మార్గమధ్యలో నాటు వేస్తున్న కూలీల వద్దకు వెళ్లి ముచ్చటించారు. వారి కష్ట, సుఖాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కూలీలకు రూ.10 వేలు అందజేశారు.

సారగండ్లగూడెం మత్స్య పారిశ్రామిక సంఘం ఎన్నిక

ఆత్మకూరు(ఎం): మండలంలోని సారగండ్లగూడెం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలను ఆదివారం నిర్వహించారు. అధ్యక్షుడిగా సారగండ్ల కృష్ణ, ఉపాధ్యక్షుడిగా యాట సత్తిరాములు, కార్యదర్శిగా కల్వాల మహేందర్, సభ్యులుగా సారగండ్ల వెంకటేశం, కల్వాల జహంగీర్, కాశయ్య, సారగండ్ల కాశయ్య, సారగండ్ల కృష్ణ ఎన్నికయ్యారు.

చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి

భూదాన్‌పోచంపల్లి : చేనేత సహకార సంఘాలు, టెస్కోకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ముఖ్య సలహాదారు బడుగు శంకరయ్య అన్నారు. ఆదివారం కేంద్రంలో స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ఎన్నికలు నిర్వహించకపోవడంతో సహకార సంఘాలు నిర్వీర్యమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత సంఘాలతో పాటు సహకారేతర సంఘాల్లో కోట్లాది రూపాయల చేనేతవస్త్రాలు పేరుకుపోయాయన్నారు. క్యాష్ క్రెడిట్ లేకపోవడంతో సంఘాలను నిర్వహించలేక కార్మికులకు ఉపాధి కల్పించలేకపోతున్నారన్నారు. వెంటనే ప్రభుత్వం వస్త్ర నిల్వలను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నూలు, ముడిసరుకు ధరలను నియంత్రించాలన్నారు. ఆయన వెంట రాష్ట్ర కమిటీ సభ్యుడు కోడె బాల్‌నర్సింహ, నాయకులు సిరిమల్లె వెంకటేశం, పాదుగు బాలరత్నం, నర్సింహ, రమేశ్, వెంకటేశం, బేతి కుమార్ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

రామన్నపేట : మండల కేంద్రంలో ఆదివారం వర్తక వ్యాపారుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కన్నెకంటి వెంకటేశ్వరాచారి, ప్రధాన కార్యదర్శిగా ఎంఎ వాహిద్, ఉపాధ్యక్షులుగా వనం భిక్షపతి, తమ్మిశెట్టి సందీప్, కోశాధికారిగా కల్లూరి నగేష్‌ను ఎన్నుకున్నారు.